# వంద శాతం పోలింగ్ నమోదు కావాలి

**• జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : భువనగిరి మున్సిపాలిటీల పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే అధికారులకు సూచించారు. గురువారం భువనగిరి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బూత్ లెవల్ అధికారులు, రీసోర్స్ పర్సన్స్, సూపర్వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకునేలా, క్షేత్రస్థాయిలో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈనెల 21లోగా ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఏరోజు ఎక్కడ, ఎలా పంపిణీ చేస్తున్నారో షెడ్యూలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలుపాలని కోరారు. ఓటరు స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు 22న రిటర్నింగ్ అధికారికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు




భువనగిరి కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి ఎ.జయరాజుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

## భువనగిరి కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జిగా జయరాజు

భువనగిరి అర్బన్, నవంబర్ 16 : భువనగిరి కోర్టు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జి ఎ.జయరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులును పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. డిసెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి పోలీసులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీమతి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఇన్‌చార్జి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథరామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జిల్లా న్యాయమూర్తి కవిత, బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

వలిగొండ, నవంబర్ 16 : మండలంలోని సంగెం, టేకులసోమారం, వలిగొండ, గోకారంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేశ్‌చంద్ర గురువారం పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల జరిగేలా అధికారులతో కలిసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య, రామన్నపేట సీఐ మోతీరాం, ఎస్ఐ ప్రభాకర్ పాల్గొన్నారు.



వలిగొండలో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీసీపీ రాజేశ్‌చంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ భిక్షపతి

## రైతు బంధు కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

**• రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ భిక్షపతి**

ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 : సీఎం కేసీఆర్ రైతులకు పెట్టుబడి సాయం కోసం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం కొనసాగాలంటే మరో సారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కొరె భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కొరె వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఎండీ అజీమ్‌మొద్దీన్, బీసీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు రంగ పరశురాములు పాల్గొన్నారు.



వలిగొండలో ఓటరు స్లిప్స్‌ల పంపిణీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఓటరు స్లిప్స్‌ల పంపిణీపై అవగాహన

వలిగొండ, నవంబర్ 16 : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఓటరు స్లిప్స్‌ల పంపిణీపై బీఎల్‌ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఓటరుకు స్లిప్, ఓటరు గైడ్, సీ విజిల్ కరపత్రాలను అందజేసి సంతాకాలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామాలవారీగా ఓటర్ల వివరాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎడమ కాల్వకు నీటి విడుదల



ఎడమ కాల్వకు వెళ్తున్న నీళ్లు

నందికొండ, నవంబర్ 16: రాష్ట్ర ప్రభుత్వం ఆదే శాల మేరకు తాగునీటి అవసరాల కోసంఎడమ కాల్వకు 1000క్యూసెక్కులతో ఎన్నెస్పీ అధికారులు గురువారం నీటి విడుదలను ప్రారంభిం చారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ నింపడానికి నీటి విడుదల చేపట్టినట్లు తెలిపారు. రోజుకు 5 వేల క్యూసెక్కులతో 10రోజుల పాటు 5టీఎంసీల నీటిని విడుదల చేస్తామని పేర్కొ న్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి విడుదల కొనసాగుతుందని పంట పొలాలకు నీటిని వినియోగించకూడదని ఎన్నెస్పీ అధికారు లు సూచించారు.

## పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి

**• దేవరకొండలో ఇంటింటి ప్రచారం**

దేవరకొండ, నవంబర్ 16: పేదల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 5, 19వ వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచా రం నిర్వహించారు. మహిళలకు ప్రభుత్వం అం దించే పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు. మున్సిపాల్టీలో అన్నిరంగాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన బీఆర్‌ఎస్ పార్టీ, కారు గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు. గతంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకో చేసేవారని సీఎం కేసీఆర్ అధికారం చేపట్టిన అనంతరం ఎప్పుడు ధర్నాలు చేపట్టలేదని శ్యామల చెప్పారు. రైతుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. నియోజకవర్గంలో నాలుగో సారి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకు మార్‌కు కారు గుర్తుకు ఓటేసి దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగురవేయాలని, అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆమె కోరారు. బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

## ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

**• ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి**

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 16 : భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పైళ్ల శేఖర్‌రెడ్డికి మద్దతు పలుకుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, గుండు మధు, కుడికాల అఖిలాబలరాం, రెడ్డి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్‌రెడ్డి, ఏనుగు కిషన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కొమురెల్లి బాల్‌రెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, రామసాని చంద్రశేఖర్‌రెడ్డి, మద్ది చంద్రారెడ్డి, నోముల నాగిరెడ్డి, సదానందరెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి

**• బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోవింద్‌యాదవ్**

చందంపేట, నవంబర్ 16 : బీఆర్‌ఎస్ పార్టీ గెలుపుతోనే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం అని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఏడుపుల గోవిందు యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని తెల్దేవర్‌పల్లిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రమార్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్‌ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు. తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ప్రచారంపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశనం చేశారు. నాయకులు కేతావత్ లక్ష్మణ్‌నాయక్, కేతావత్ లక్ష్మణ్‌నాయక్, లాల్‌సింగ్, నాయక్, బోయపల్లి శ్రీను, కేతావత్ శంకర్‌నాయక్, శవ్వనారాయణ, సర్పంచులు రవినాయక్, పాపానాయక్, దేవానాయక్, అర్జున్‌నాయక్, తరి గోవర్ధన్, సయ్యద్, వెంకటయ్య, గోవిందు యాదవ్, ముత్తయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజల కరపత్రం ఆవిష్కరణ

బొడ్రాయిబజార్, నవంబర్ 16 : జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో సత్య సాంబ శివస్వామికి కార్తీకమాసం నెల రోజుల పాటు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. గురువారం దేవాలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో కార్తీకమాస పూజల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నెల రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భక్తులే స్వయంగా గర్భ గుడిలోకి వెళ్లి తమ స్వహస్తాలతో స్వామివారికి అభిషేకం చేసేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.